22న 'ఆత్మీయ కలయిక'

అంబాజీపేట: కోడూరుపాడు వై జంక్షన్ వద్ద ఈ నెల 22వ తేదీన నిర్వహించే హర్ష కుమార్ ఆత్మీక కలయికను ప్రతి ఒక్కరూ వచ్చి విజయవంతం చేయాలని సర్పంచ్ జల్లి బాలరాజు, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమాలు పిలుపునిచ్చారు. పుల్లేటికుర్రులో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద సర్పంచ్ బాలరాజు అధ్యక్షతన ఆత్మీయ కలయిక పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఈ ఆత్మీయ కలయికలో పాల్గొనాలని కోరారు.









పేదలకు మరింత మెరుగైన వైద్యం

- ఎమ్మెల్యేలు రాపాక వరప్రసాదరావు, చిర్ల జగ్గిరెడ్డి
- గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం

సఖినేటిపల్లి: డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీని పేదవాడికి మరింత చేరువ చేస్తూ, ఉచిత వైద్య పరిమితిని రూ.25 లక్షలకు పెంచుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. బుధవారం కేశవదాసుపాలెం శివారు మెండుపాలెంలో ఎమ్మెల్యే రాపాక, అధికారులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బందితో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకూ వెళ్లి సీఎం జగన్ పాలనలో ఆయా కుటుంబాలకు అందించిన సంక్షేమ ఫలాలు వివరించే బ్రోచర్లను ఎమ్మెల్యే అందజేశారు. సాంకేతిక కారణాల రీత్యా అర్హులకు పథకాలు అందకపోతే వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కొత్త ఫీచర్లతో ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులు పంపిణీ ప్రతి ఇంటికి చేరేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు యెనుముల చిట్టిబాబు, ఎంపీటీసీ బెల్లంకొండ సత్యవతి, పార్టీ వైస్ ప్రెసిడెంట్ పెదపాటి నాగలక్ష్మి, మహిళా అధ్యక్షురాలు మొల్లేటి మహేశ్వరి, సచివాలయ కన్వీనర్లు కొల్లాబత్తుల చిట్టిబాబు, గన్నాబత్తుల సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.


మెండుపాలెంలో పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రాపాక


ర్యాలిలో వృద్ధురాలితో మాటాడుతున్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

వైఎస్సార్ సీపీతోనే గ్రామాల అభివృద్ధి

ఆత్రేయపురం: వైఎస్సార్ సీపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ర్యాలి గ్రామంలో చర్చి వద్ద మంగళవారం సాయంత్రం పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. అక్కడకి వచ్చిన ప్రజలు సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. బుధవారం ఉదయం ర్యాలి జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎంపీపీ కుండ అన్నపూర్ణ, జెడ్పీటీసీ బోణం సాయిబాబు, జిల్లా వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల శ్రీధర్, రూరల్ బ్యాంక్ అధ్యక్షుడు పేర్చేర్ల కృష్ణంరాజు, కోఆప్షన్ మెంబర్ పీఎస్‌రెడ్డి జయపాల్, శ్రీజగన్మోహనీకేశవ స్వామి మాజీ చైర్మన్ పెన్మెత్స సత్యనారాయణరాజు, వాడపల్లి దేవస్థానం డైరెక్టర్ మెర్ల వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ ఈలి శ్రీరామచంద్రమూర్తి, వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి ఆయన ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలందరికీ పథకాలు అందించారని, వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఆయనే అధికారంలోకి వచ్చేలా మనందరం కృషి చేద్దామన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, ఎంపీడీవో నాతిబుజ్జి, తహసీల్దారు డీవీఎస్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

అందరి సహకారంతో గ్రామాభివృద్ధి

అంబాజీపేట: గ్రామాభివృద్ధి జరగాలంటే అందరి సహకారంతోనే సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యేలు పాముల రాజేశ్వరిదేవి, మానేపల్లి అయ్యాజీ వేమా అన్నారు. పుల్లేటికుర్రు సెంటర్‌లో గ్రామస్తులు, పంచాయతీ పాలక వర్గం, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో గాంధీ, అభయాంజనేయ స్వామి విగ్రహాలతో పాటు బస్ షెల్టర్ నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. స్థానిక సెంటర్‌లో ఉన్న గాంధీ, బస్ షెల్టర్‌లను తొలగించి వాటి స్థానే నూతనంగా నిర్మించడంతో పాటు అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని పెట్టనున్నామన్నారు. గ్రామస్తులు, పంచాయతీ పాలకవర్గం సహకరాంతో ఈ కార్యక్రమం చేయనున్నామని విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు.



జగన్‌తోనే సమగ్రాభివృద్ధి

మలికిపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని మండల జేఏసీ కన్వీనర్ చింతా రాజబాబు అన్నారు. మండలంలోని రామరాజులంక గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ జెండా, ప్రభుత్వ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించారు. రాజబాబు మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి జగన్ అహర్నిశలూ శ్రమిస్తున్నారని అన్నారు. ఎంపీటీసీ మేడిచర్ల వెంకట్రాజు, సొసైటీ చైర్మన్ చొప్పల రాజేశ్వరరావు నల్లి బాల కృష్ణ, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట: వానపల్లి గ్రామ సచివాలయం - 1 పరిధిలో బుధవారం సాయంత్రం 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం నిర్వహించారు. గ్రామ కార్యదర్శి వీవీ రామన్ అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీపీ గంగాధరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు, కొత్తపేట పీఏసీఎస్ అధ్యక్షుడు ముసునూరి వెంకటేశ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్ సాకా జానకిరామరాజు, గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు జి. శ్రీనివాసరావు, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు బండారు దొరబాబు, ఇసుకపట్ల సునీల్, డి.మాధవరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


రామరాజులంకలో ప్రభుత్వ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించిన రాజబాబు

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

ఆలమూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతా మహాలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు అన్నారు. సర్పంచ్ యు.లక్ష్మీ మౌనిక, ఉప సర్పంచ్ పి.సుజాత ఆధ్వర్యంలో మండలంలోని మడికి గ్రామ సచివాలయం -1లో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, గృహసారధులు తదితరులు గ్రామ వలంటీర్లతో కలిసి గ్రామంలో పర్యటించారు. ప్రభుత్వ పథకాలు వివరించారు. నియోజకవర్గ బూత్ కమిటీ మేనేజర్ నామాల శ్రీనివాసు, ఎంపీడీఓ కె.జాన్‌లింకన్, ఈఓపీఆర్‌డీ పిఆర్‌సి.రాజ్‌కుమార్, గ్రామ కార్యదర్శి కె.మోక్షాంజలి, చెల్లుబోయిన ముసలయ్య, మల్లి మొగ్గల చిన్న, గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు

సఖినేటిపల్లి: స్థానిక శాంతి సదన్‌లో బుధవారం రాజోలు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా ఆధ్వర్యాన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పాటి శివకుమార్, యువ నాయకుడు రాపాక వెంకట్‌రామ్ కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం సదన్‌లోని పిల్లలకు భోజన వసతి కల్పించారు. వారికి స్వయంగా వారంతా భోజనాలు వడ్డించారు. నియోజకవర్గ కన్వీనర్ తాడి రాజేష్, పార్టీ మండల అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్, యూత్ అధ్యక్షుడు నల్లి సుధీర్, మండల కన్వీనర్లు జె.ఉదయకిరణ్, వి.రాకేష్, కో కన్వీనర్లు జయకుమార్, దుర్గారావు పాల్గొన్నారు.


సఖినేటిపల్లి శాంతి సదన్‌లో కేక్ కట్ చేస్తున్న శివకుమార్, వెంకట్‌రామ్



ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యం

రాజోలు: ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. బుధవారం రాజోలులో ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన ఆరోగ్యశ్రీ కార్డులను అర్హులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచడంపై ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. సర్పంచ్ రేవు జ్యోతి, ఏఎంసీ చైర్‌పర్సన్ గుబ్బల రోజారమణి, జెడ్పీటీసీ మట్టా శైలజ, మండల పార్టీ అధ్యక్షుడు కట్టా శ్రీనివాసరావు, ఎంపీటీసీలు చెల్లింగి లక్ష్మీఈశ్వరి, కొపనాతి పుష్పలత, మండల ప్రధాన కార్యదర్శి మట్టా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

శివారు ప్రాంతాలకు రక్షిత తాగునీరు

రాజోలు: శివారు ప్రాంతాలకు రక్షిత తాగునీరు అందించేందుకు ప్రత్యేక తాగునీటి ట్యాంకులు, పైప్‌లైన్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. బుధవారం రాజోలు, పొదలాడ, సోంపల్లి గ్రామాల్లో రక్షిత తాగునీటి ట్యాంకుల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రాపాక భూమి పూజ చేశారు. సర్పంచులు రేవు జ్యోతి, కట్టా శ్రీనివాసరావు, కడలి సత్తిపండు, ఎంపీటీసీలు చెల్లింగి లక్ష్మీఈశ్వరి, కొపనాతి పుష్పలత, నాయకులు బండారు కాశీ, ఉచ్చుల దాసు, బొమ్మిడి వెంకటేష్, తిరుమాని రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

సఖినేటిపల్లి: అంతర్వేది దేవస్థానం పంచాయతీ పరిధిలోని మెయిన్ రోడ్డులోని ఆక్రమణలను బుధవారం పంచాయతీ సిబ్బంది జేసీబీ ద్వారా తొలగించే పనులు చేపట్టారు. పుణ్యక్షేత్రానికి వెళ్లే ప్రధాన రహదారిలోని ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేసినా పట్టించుకోకపోవడంతో పంచాయతీ ఈ చర్యలు చేపట్టింది. సర్పంచ్ కొండా జాన్‌బాబు ఆధ్వర్యంలో కార్యదర్శి సత్యనారాయణ, వీఆర్వో ప్రసాద్ తొలగింపు పనులను పర్యవేక్షించారు.

విద్యుత్ వనరులపై అవగాహన

ఆత్రేయపురం: స్థానిక మహాత్మాగాంధీ కళాశాల వద్ద బుధవారం విద్యుత్ వారోత్సవాలపై ఎలక్ట్రికల్ ఏఈ బాపిరాజు, సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో విద్యుత్‌కు అవసరమైయ్యే వనరుల అభివృద్ధి, వాటి వినియోగం, భవిష్యత్ తరాలు ఏవిధంగా ఉండాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సెక్రటరీ పీఎస్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ జిల్లా విద్యార్థి విభాగం వైస్ ప్రెసిడెంట్‌గా సహదేవ్

సఖినేటిపల్లి: మండల పరిధిలోని ఉయ్యూరువారి మెరకకు చెందిన తాడి సహదేవ్‌ను వైఎస్సార్ సీపీ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా స్టూడెంట్ వింగ్ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా బుధవారం నియమించారు. ఈ మేరకు తాడేపల్లిలోని కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి అధికారికంగా ఉత్తర్వులు వెలువడినట్టు ఆయన తెలిపారు. విద్యార్థి విభాగం జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా ఎంపికైన సహదేవ్‌ను రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అభినందించారు.

బాల బాలాజీ సన్నిధిలో సాయికుమార్

మామిడికుదురు: అప్పనపల్లి శ్రీబాల బాలాజీ స్వామిని దర్శనం చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ప్రముఖ సినీ నటుడు సాయికుమార్ పేర్కొన్నారు. ఆయన బుధవారం అప్పనపల్లి శ్రీబాల బాలాజీ స్వామిని దర్శించుకున్నారు. అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేదాశీర్వచాలు అందించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ట్రస్టు బోర్డు సభ్యుడు కొమ్ముల సూరిబాబు సాయికుమార్‌కు స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందించారు.


సినీ నటుడు సాయికుమార్‌కు స్వామి చిత్రపటం అందజేస్తున్న చైర్మన్ రామకృష్ణ

అంతర్వేది గోశాలకు దాణా వితరణ

సఖినేటిపల్లి: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలోని గోశాలకు బుధవారం పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన కుమార్ రైస్ ఇండస్ట్రీస్ అధినేత దేవరపు ఆనందబాబు దాణా వితరణ చేశారు. సుమారు రూ.13,500 విలువ గల 50 కేజీల తవుడును గోశాలకు ఇచ్చారు. ఆ బస్తాలను ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణకు అందజేశారు. అర్చకులు, స్వామివారి సేవా బృందం సభ్యులు, గోశాల సిబ్బంది పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె

ఆలమూరు: దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది బుధవారం విధులను బహిష్కరించి సమ్మె బాట పట్టారు. తమ న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే వరకూ నిరవధిక సమ్మెను చేపడతామని హెచ్చరించారు.

నగదు చోరీపై కేసు

కొత్తపేట: నగదు చోరీపై కేసు నమోదు చేసినట్టు కొత్తపేట ఎస్సై డి.జ్వాలసాగర్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పలివెల గ్రామంలో పి.జి కాలేజీ సమీపంలో నివాసముంటున్న యల్లమెల్లి రత్నాజీ తన కుటుంబ సభ్యులతో ఈ నెల 12వ తేదీన పెళ్లి నిమిత్తం రాజమండ్రి బంధువుల ఇంటికి వెళ్లాడు. అనంతరం బుధవారం ఉదయం రాజమండ్రి నుంచి ఇంటికి వచ్చేసరికి తాళాలు బద్దలు కొట్టి ఉండడంతో లోపలికి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉండడంతో బీరువాలో పెట్టిన నగదు రెండు లక్షల రూపాయలు కనిపించకుండా పోయాయి.దీనిపై బాధితుడు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా చిట్టాల

పి.గన్నవరం: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఎల్.గన్నవరం గ్రామానికి చెందిన చిట్టాల రామ జోగేశ్వరరావు నియమితులయ్యారు. ఈమేరకు అధిష్ఠానం నుంచి వచ్చిన నియామకపు ఉత్తర్వులను అమలాపురంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన అందుకున్నారు. తన నియామకానికి కృషి చేసినవారందికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

అయినవిల్లిలో క్రిస్మస్ వేడుకలు

అయినవిల్లి: పరలోక అగ్ని అపోస్తలిక్‌మినిస్ట్రీ ఆధ్వర్యంలో అయినవిల్లి పెదపేటలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిపారు. పాస్టర్స్ జ్యోతిబాబు, ఎన్.పాల్ క్రిస్మస్ సందేశం ఇచ్చారు. ఏసు సేవకులకు దుస్తులు అందజేశారు.

